వేసవి భత్యం అందేనా?

- గతేడాది నుంచి కూలీలకు నిలిపివేత
- గతంలో ఫిబ్రవరి నుంచి జూన్ వరకు
- ఎదురుచూస్తున్న కూలీలు



జంగపల్లిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

గన్నేరువరం: వలసల నివారణకు సొంత గ్రామం లోనే ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని తీసుకొచ్చి.. కూలీలకు స్థానికంగానే పనులు కల్పించేది. వేసవి నేపథ్యం లో వీరి శ్రమకు తగినట్లుగా కూలీతో పాటు అద నపు భత్యం చెల్లించేది. ఈక్రమంలో ఉపాధి పనులు, కూలీ భత్యం తదితర వాటి నిర్వహణకు గతంలో రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేసింది. ఇందులో వేసవి భత్యం అందించే ఆప్షన్ లేకపోవడంతో గతేడాది నిలిపివేశారు. వీటితో పాటు వేసవిలో అందించే ప్రత్యేక సౌకర్యాలు కూడా అదే విధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఇదీ పరిస్థితి...

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మండ లంలోని 16 జీపీల్లో 11,728 మంది కూలీలు న్నారు. గతేడాది కి సంబంధించి 330 కుటుం బాల్లో 4,695 మంది కూలీలకు 1,55,487 రోజుల పనిదినాలు కల్పించారు. చెరువులు, కాల్వల్లో పూడి కతీత, కందకాలు తవ్వడం, హరితహారంలో అవెన్యూ, కమ్యూనిటీ, మిడ్ మానేరు డ్యాం వరద కాల్వలకు రెండువైపులా మొక్కలు నాటడం వంటి పనులు చేపట్టారు. 2022లో మార్చి, ఏప్రిల్, మే నెలలో అత్యధికంగా రోజుకు 3వేల మంది కూలీ లకు పనులు కల్పించారు. ఉపాధిహామీ పథకంలో ఏడాది బడ్జెట్‌కు రూ. 4,41,19000 విలువైన పనులు జరిగాయి. ఇందులో రూ.2,74,55,000 విలువైన పనులను కూలీల ద్వారా, రూ.1,66,64000 మెటీరియల్ ద్వారా పనులు చేప ట్టారు. కాని కూలీలు చేసిన పనులకు వేసవి భత్యం మాత్రం చెల్లింపులు జరగలేదు

సాఫ్ట్‌వేర్‌లో నో ఆప్షన్..

గతంలో రాష్ట్రప్రభుత్వం నిర్వహణలోని టీసీఎస్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఉపాధిహామీకి సంబంధించిన అన్ని కార్యకలాపాలు నిర్వహించేవారు. కేంద్ర ప్రభు త్వం గతేడాది నుంచి కొత్త సాఫ్ట్‌వేర్ ఎన్ ఐసీని తీసుకొచ్చింది. ఈ సాఫ్ట్‌వేర్‌లో వేసవి భత్యం అందించేందుకు ఆప్షన్ లేకపోవడంతో చెల్లింపులు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా రబీలో వరినాట్లు ముగి యడంతో వ్యవసాయ పనులు 50శాతం తగ్గుముఖం పడతాయి. ఈ నేప థ్యంలో కూలీలకు ఉపాధిహామీ పథకం వరంలా మారింది. చాలా గ్రా మాల్లోని కూలీలకు ఉపాధి హామీ పనులే ఆధారం. ప్రస్తుతం ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న కూలీలకు రోజువారి కూలీ రూ. 257 చెల్లిస్తున్నారు. దీనికి అదనంగా వేసవి భత్యం గతంలో చెల్లింపులు ఉండేవి.

ఫిబ్రవరి నుంచే....

వేసవిని పరిగణలోకి తీసుకుని శ్రమకు తగ్గవేతనం అందించేందుకు వేసవి భత్యం అమల్లోకి తెచ్చారు. గతంలో ప్రభుత్వం వేసవి భత్యాన్ని ఫిబ్రవరి నుం చి అమలు చేసేది. జూన్ వరకు నిర్దేశిత మొత్తంలో వర్తింపజేసేవారు. ఫిబ్రవరిలో 20శాతంతో ప్రారం భమై నెలనెలా పెంచుతూ మార్చిలో 25, మేనె లలో 30, జూన్‌లో 20శాతం వేసవి భత్యాన్ని కూలీ లకు చెల్లించేవారు. ప్రస్తుతం అందిస్తున్న కూలీకి అదనంగా ఈ భత్యం ఉంటోంది. 2023–24లో కూలీలకు రెండు లక్షల పనిదినాలు కల్పించడమే లక్ష్యంగా పె ట్టుకున్నట్లు అధికారులు చెబు తున్నారు. ఈ ఏడాదై నా వేసవి భత్యం అమలుచే యాలని కూలీలు కోరుతున్నారు.

వేసవి భత్యం అందించాలి



వేసవిలో ఉపాధిహామీ పనులు చేసిన పనిది నాలకు వేసవి భత్యం చెల్లించేవారు. గతేడాది రాలేదు. ఈ ఏడాది కూడా ఇవ్వడం లేదు. ప్రతీ కూలికి వేసవి భత్యాన్ని అందించాలి. అప్పుడే పనితగ్గ కూలీ వస్తోంది.

– రేణుక, గునుకులకొండాపూర్, కూలీ

సాఫ్ట్‌వేర్ మారడంతో



గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలోని టీసీఎస్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఉపాధిహామీకి సంబంధించిన అన్ని కార్యకలాపాలు నిర్వహిం చాం. కేంద్రప్రభుత్వం గతేడాది నుంచి కొత్త సాఫ్ట్‌వేర్ ఎన్ఐసీని తీసుకొచ్చింది. ఈ సాఫ్ట్‌వేర్‌లో వేసవి భత్యం అందించేందుకు ఆప్షన్ లేకపోవడంతో చెల్లింపులు నిలిచిపోయాయి.

– నర్సింహారెడ్డి, ఇన్‌చార్జి, ఎంపీడీవో, గన్నేరువరం

క్లుప్తంగా

పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న సీపీ సుబ్బరాయుడు

చొప్పదండి: పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌ను కరీంనగర్ సీపీ సుబ్బరాయుడు బుధవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. ప్రతీ పిటీషన్‌జనరల్ డైరీలో నమోదుచేయాలని సూచించారు. ఫిర్యా దుదారులకు రిసిప్ట్ అందించాలని ఆదేశించా రు. ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కరించా లని ఎస్సై ఉపేంద్రచారిని ఆదేశించారు.కరీంన గర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు, చొప్పదం డి సీఐ రవీందర్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తె, మెట్టెలు పంపిణీ



పుస్తె,మెట్టెలు అందజేస్తున్న నాగరాజు

మానకొండూర్: మండలకేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కనకం శంకరయ్య, నాగ లక్ష్మి కూతురు సరళాదేవి, వివాహం వెంకటేశ్ తో జరగ్గా వధువుకు పుస్తెమెట్టెలు, 50 కేజీల బియ్యం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు అందించారు. ఈ సందర్భంగా నాగ రాజుకు వధువు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యద ర్శి సొన్నాకుల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రదీప్‌యాదవ్, బూత్ అధ్యక్షులు కొండ్ర హరీశ్, ఏడెల్లి సంపత్, కొండ్ర భాస్కర్, నాగరాజు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఇందిరాదేవి



ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

హుజూరాబాద్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్‌గా డా.పి.ఇందిరాదేవి బుధవారం బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రిన్సిపాల్ గొడిశాల రమేశ్, అధ్యాపక బృంద ం, విద్యార్థులు పుష్పగుచ్ఛం అందించి శాలు వాతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రి న్సిపాల్ పీఎల్ఎస్ మూర్తి, ఐక్యూ ఏసీ కో–ఆర్డి నేటర్ డా.పి. దినకర్, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.జి.శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కవిత

రామడుగు: రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న రెం డోవిడత 'కంటివెలుగు' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కవిత కోరారు. రామడుగు మండలంలోని కోరటపల్లి లో బుధవారం 'కంటివెలుగు' వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం పేదల కోసం 'కంటివెలుగు' వైద్యశిబిరం నిర్వహిస్తోం దని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వైద్యాధికారి రమేశ్, సర్పంచ్ మన్నె దర్శన్‌రావు, ఉపసర్పం చ్ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న అనిల్ గౌడ్

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి ఉపస ర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధ వారం పారిశుద్ధ్య కార్మికులకు కొత్త బట్టలు పం పిణీచేశారు. ఈ సందర్భంగా అనిల్‌గౌడ్ మా ట్లాడుతూ.. నిత్యం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉ ంచుతున్న కార్మికులకు దుస్తులు పంపిణీ చేయ డం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమానికి సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఇనుకొం డ జితేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షు డు రావుల రమేశ్ హాజరై పంపిణీచేశారు.

ఆర్థికసాయం అందజేత

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూ ర్ జీపీ పరిధిలోని తోకలపల్లికి చెందిన కదిరే నాగరాజు గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబానికి బుధవారం ఎంపీపీ రాణి సురేం దర్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. ఉపసర్పంచ్ జయసుధ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- రెండు గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

గన్నేరువరం: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వధ్యేయమ ని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ఈ సం దర్భంగా మండలకేంద్రం గన్నేరువరంలో సీసీరోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జంగపల్లి లో నిర్మించిన ముదిరాజ్ సంఘం నూతన భవనా న్ని ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కు లను పంపిణీచేశారు. అన్నిరంగాల్లో గ్రామాలను అ భివృద్ధి చేస్తున్నామని ఇందులో భాగంగా సీసీరోడ్లు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మా డుగుల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షు డు గంప వెంకన్న, పీఆర్ఏఈ స్నేహజ్యోతి, ఆర్ఎస్ ఎస్ మండల కోఆర్డినేటర్ బద్దం తిరుపతిరెడ్డి, సర్ప ంచు, ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు,సర్పంచులు పుల్లెలలక్ష్మి, అటికం శారద, పీచు చంద్రారెడ్డి, ఎంపీటీసీ అటికం రాజేశం, డైరెక్టర్లు గొల్లిపల్లి రవి, అటికం రవి, రమ ణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ, నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ



పరీక్ష ప్యాడ్లు అందిస్తున్న సర్పంచ్ సరోజన

రామడుగు: మండలంలోని వెలిచాల జెడ్పీ పాఠశా లలో పదోతరగతి విద్యార్థులకు బుధవారం సర్పం చ్ వీర్ల సరోజన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల కడుపు కొట్టడం బీజేపీ నైజం



చొప్పదండి/గంగాధర: పేదల కడుపుకొట్టడం బీజేపీ నైజం అని ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ విమర్శించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ.. ఇప్పటికే రూ.వెయ్యి దాటిన సిలిండర్ ధరను మరో రూ. 50 పెంచి పేదలపై మరింత భారం మోపిందన్నారు. 2014లో రూ.400 ఉన్న సిలిండర్ ధర రూ.1,155 పెంచిందన్నారు. గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

'రేవంత్ రెడ్డిపై దాడికి పాల్పడడం సిగ్గుచేటు'



మాట్లాడుతున్న కవ్వంపల్లి సత్యనారాయణ

హుజూరాబాద్‌రూరల్: ప్రజా సమస్యలు తెలుసు కుంటూ... ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయ కులు రాళ్లదాడికి పాల్పడడం సిగ్గుచేటని జిల్లా కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ అ న్నారు. మండలంలోని శాలపల్లి–ఇంద్రానగర్ గ్రా మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడారు. భూపాలపల్లి జిల్లాలో నిర్వహిం చిన రేవంత్‌రెడ్డి బహిరంగ సభలో బీఆర్ఎస్ నాయ కులు దాడులకు పాల్పడడం బీఆర్ఎస్ పార్టీ దిగజా రుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభు త్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తే దాడులకు పాల్పడడం సరికాదన్నారు. ప్ర ధాని మోదీ ప్రభుత్వం ఆర్థికరంగాన్ని కుదేలు చే స్తుండడంతో దేశ ప్రజలపై పెను భారం పడుతోంద న్నారు. ఈటల రాజేందర్‌ను గెలిపిస్తే ఇక్కడి ప్రజల కు జరిగిన లాభమేమిటో గమనించాలన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే ఈటల రాజేం దర్ అక్రమ ఆస్తులపై చార్జీషీట్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బల్మూరి వెంకట్, నాయకులు సొల్లుబాబు, ఎండీ. అప్సర్ తదితరులు ఉన్నారు.

పద్మశాలీ సంఘం గ్రామకమిటీ ఏర్పాటు



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న సభ్యులు

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్‌లో పద్మశాలీ గ్రామశాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప ద్మశాలీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వంగ ర మల్లేశం తెలిపారు. బుధవారం సంఘం కార్యాల యంలో సమావేశానికి పద్మశాలీ కులస్తులు హాజర య్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా వెంకటేశ్వ ర్లు, ఉపాధ్యక్షుడిగా కొండి మల్లేశం, కార్యదర్శిగా మంచిల్ల మహేందర్, కోశాధికారిగా గొవిందు ర వీందర్ ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికలకు పద్మశాలీ సంఘం ప్రధానకార్యదర్శి మంచికట్ల కనుకయ్య, కోశాధికారి వెంకటేశం హాజరయ్యారు.

వైభవంగా పుష్పార్చన



పుష్పార్చన చేస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమం లో ఆలయాభివృద్ధి కమిటీ చైర్మన్ చెన్నమనేని రాజేందర్‌రావు, కల్యాణోత్సవ నిర్వాహకులు వంచ సువర్ణ–కిష్టారెడ్డి, వంచ సుమలత–ఉపేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎడెల్లి సత్యనారాయణరెడ్డి, వీడీసీ చైర్మ న్ నాగుల రాజశేఖర్‌గౌడ్ పలువురు పాల్గొన్నారు.

నేడు కర్ర వేలం

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ శివారులో ని మాదిగ కుంట శివారులోని ట్రాక్టర్ లోడు తుమ్మ కర్రను గురువారం ఉదయం సర్పంచ్, పాలకవర్గం సమక్షంలో పంచాయతీ కార్యాలయ ఆవరణలో వేలం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి రాజు తెలిపారు. ఆసక్తిగల వారు వేలం పాల్గొనాలని కోరారు.

ఉపాధి పనుల పరిశీలన



రామడుగు: మండలకేంద్రంలో ఉపాధిహామీ పనులను బుధవారం ఎంపీడీవో రాజీవ్‌మ ల్హోత్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీలకు సౌకర్యాలు అం దుబాటులో ఉంచాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముత్తారంలో పెద్దమ్మతల్లి బోనాలు

శంకరపట్నం: మండలంలోని ముత్తారం గ్రామంలో బుధవారం పెద్దమ్మతల్లికి మహిళలు బోనాలు సమర్పించారు. పెద్దమ్మ జాతర సందర్భంగా బోనాలతో ముది రాజ్ మహిళలు గ్రామంలో ఆల యానికి తరలివెళ్లారు. డప్పుకళా కారులకు రచయిత, గాయకుడు పొద్దుపొడుపు శంకర్ డప్పులు అందించారు.



బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

పట్టుదలతో చదివి ఉన్నతంగా రాణించాలి



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

గంగాధర: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని మధురానగర్ చౌరస్తాలోని సురభికాన్వెంట్ పాఠశాల హెచ్ఎం వీరేశం అన్నారు బుధవారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు స మావేశం నిర్వహించారు. వచ్చేనెల 3వ తేదీ నుంచి పదోతరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు పరీక్షలకు సిద్ధంకావాలన్నారు. విద్యార్థుల సాంస్కృ తిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ వీరనర్స య్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



విరాళం అందిస్తున్న కనుకయ్య

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట శ్రీమాన సాదేవి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు కొత్తప ల్లి మండలం బావుపేటకు చెందిన రవ్వనేని కనుక య్య రూ.1,01,116 విరాళం అందించారు. ఈసంద ర్భంగా వారిని ఆలయకమిటీ సభ్యులు శాలువా తో సన్మానించి, తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్ర మంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు బద్దం నర్సింహా రెడ్డి, చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మామిడాల నాగసాయిశర్మ,బద్దం బుట్టా రెడ్డి, బద్దం లచ్చిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

చొప్పదండి: మండలంలోని మంగళపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీవేంకటేశ్వర ఆలయానికి కుంట తిరు మల్‌రెడ్డి, లక్ష్మి దంపతులు బుధవారం రూ. లక్ష విరాళం అందించారు. గడ్డం లక్ష్మీదేవమ్మ, రాఘవరె డ్డి జ్ఞాపకార్థం విరాళం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగు రవీంద ర్‌రెడ్డి, ఏనుగు స్వామిరెడ్డి, గాండ్ల లక్ష్మణ్, ఎవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ కార్యాలయం ప్రారంభం



ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు, నాయకులు

చొప్పదండి: నియోజకవర్గ కేంద్రంలో బుధవారం వైఎస్సార్ టీపీ కార్యాలయాన్ని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తడగొండ సత్యరాజ్‌వర్మ ప్రారంభించారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా నుంచి వందలాదిగా మహిళలు, కార్యకర్తలతో వర్మ పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అధినేత్రి ఆదేశాలతో మహా పాదయాత్ర నిర్వహించి పార్టీ కార్యాలయం ప్రారంచామన్నారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు గాదె స్రవం తి, జాడి ప్రేమ్‌కుమార్, కాముని గంగాధర్, గుర్రం మధుకర్‌రెడ్డి, దాసరి రవిశాస్త్రి, అత్తాపురం తిరుప తి, మర్రి మోహన్, పెంచాల వెంకటేశ్, తోడేటి తిరు పతి, గుడిసె చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతపై పోలీసుల అవగాహన



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐ రవిందర్

చొప్పదండి: సైబర్ సెక్యూరిటీ హెల్ప్‌లైన్‌ను బాలిక లు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ రవిందర్ కోరారు. పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో బుధవారం వి ద్యార్థినులకు మహిళల భద్రతపై పోలీసులు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరి టీ హెల్ప్‌లైన్‌తో పాటు, 100 కాల్స్, షీటీం వ్యవహా రాలు, ఫోక్సో చట్టం కేసులపై వివరించారు. అధికా రుల సెల్‌నంబర్‌లతో కూడిన వాల్ పోస్టర్ ఆవిష్క రించారు. అన్ని విద్యాసంస్థల్లో వాల్‌పోస్టర్‌లు అతికి స్తున్నామన్నారు. ఎస్సై ఉపేంద్రచారి, ప్రిన్సిపాల్ స్వాతి, పోలీసులు, పాఠశాలసిబ్బంది పాల్గొన్నారు.

యూబీఐ బీఎంపై డీజీఎంకు ఫిర్యాదు

శంకరపట్నం: కేశవపట్నం యూనియన్ బ్యాంక్ మేనేజర్, వడ్డీవ్యాపారిపై యూనియన్‌బ్యాంక్ డీజీ ఎంకు బుధవారం లక్ష్మి అనే బాధితురాలు ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే.. గతంలో లక్ష్మి భర్త బ్యాంకులో బంగారం తాకట్టుపెట్టి రుణం పొం దాడని పిల్లి సమ్మయ్య అనేవ్యక్తి పలుమార్లు వచ్చి ఒత్తిడిచేశాడని డీజీఎంకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొ న్నారు. సమ్మయ్య ఒత్తిడితో భూమి కౌలు డబ్బులు రూ.28వేలు బ్యాంక్‌లో చెల్లించాలని అతడికి అం దించానన్నారు. దీంతో డబ్బులు బ్యాంకులో చెల్లిం చి బంగారం విడిపించాడని తనకు బంగారం ఇవ్వ కుండా పంట రుణం చెల్లించాలంటూ బ్యాంకులో బంగారం పెట్టి రూ.43వేలు తన ఖాతాలోకి జమచే సుకున్నాడని ఆరోపించారు. ఈ విషయమై డీజీఎం , ఏజీఎంలకు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు లక్ష్మి పేర్కొన్నారు. బ్యాంక్‌లో వడ్డీ వ్యాపారం చేస్తూ చదువు రాని అమాయకులను మోసం చేస్తున్న సమ్మయ్య బ్యాంక్ లావాదేవీలపై విచారణ చేయాలని మోసం చేసిన వ్యక్తితో పాటు మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుచేశారు.

ఆర్థికసాయం అందజేత



రాజును సన్మానిస్తున్న అంజయ్య, నాయకులు

చిగురుమామిడి: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయ కుడు పిడిశెట్టి రాజును చిగురుమామిడి బీఆర్ఎస్ మండల నాయకులు సన్మానించారు. బుధవారం రాజు సీఎం కేసీఆర్ జన్మదినం నాటినుంచి తిరుపతి పుణ్యక్షేత్రానికి సైకిల్‌పై యాత్ర చేస్తూ బయలు దేరి నందున బీఆర్ఎస్ నాయకులు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా శాలువాక ప్పి పూలమాల వేసి సన్మానించారు. యాత్ర విజయ వంతంకావాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజ య్య, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, మండ ల ఉపాధ్యక్షుడు భేతి రాజిరెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, నవాబ్‌పేట్ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్‌కుమార్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు పెనుకులతిరుపతి, నాయకులు సిరాజ్‌పాషా, పిల్లి వేణు, అందె పర్శరాములు, రాజే శం, రాజిరెడ్డి, సంపత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గొర్రెల పెంపకందార్ల సహకార సంఘం ఎన్నికలు



చిగురుమామిడి: మండలంలోని రామం చ గ్రామం ప్రాథమిక గొర్రెల పెంపకం దార్ల సహకార సంఘం ఎన్నికలు జరిగాయి. బుధవారం సంఘం ఆవర ణలో ఏర్పాటుచేసిన సమావేశంలో యాదవులు పాల్గొన్నారు. గౌరవాధ్యక్షు డిగా చిగుర్ల చిన్న అంజయ్య, అధ్యక్షు డిగా మునిపాల తిరుపతి, ఉపాధ్య క్షుడిగా చిగుర్ల ఏల్లేశ్, ప్రధానకార్యద ర్శిగా పెద్ది సంపత్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకు న్నారు. ఎన్నికైన వారిని యాదవులు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యాదవ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.